క్లుప్తంగా

తైక్వాండో కిట్లు పంపిణీ



కిట్లు పంపిణీ చేస్తున్న సర్పంచ్, ఎంపీటీసీ

శంకరపట్నం: మండలంలోని కన్నాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం తైక్వాండోలో ప్రతిభకనబరుస్తున్న ఇద్దరు విద్యార్థులకు రూ.24వేలు విలువ చేసే కిట్లు సర్పంచ్ వెంకటరమణారెడ్డి అందించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ భాగ్యలక్ష్మి, మాజీ సర్పంచ్ సదానందం, హెచ్ఎం శ్రీనివాస్ పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనం అందజేత



మానకొండూర్: మండలంలోని జగ్గయ్యపల్లి గ్రామానికి చెందిన దివ్యాంగుడు మల్లం చరణ్‌కు స్వాతంత్య్ర దినోత్సవాల్లో భాగంగా కరీంనగర్ పరేడ్ గ్రౌండ్‌లో సుడా చైర్మన్ జీవీ రామక్రిష్టారావు చేతుల మీదుగా ప్రభుత్వం సమకూర్చిన ద్విచక్ర వాహనాన్ని మంగళవారం అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ దీపలక్ష్మణ్, ఉపసర్పంచ్ సంపత్‌రెడ్డి తదితరులున్నారు.

గౌడబీమా ప్రవేశపెట్టాలి



మాట్లాడుతున్న తిరుపతి

చిగురుమామిడి: రైతుబీమా మాదిరిగానే గౌడ బీమా పథకం అమలు చేయాలని చిగురుమామిడి మండల గౌడ సంఘం అధ్యక్షుడు టి.తిరుపతి ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం చిగురుమామిడిలో మండల గౌడసంఘం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గౌడ కులస్తులను ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు. రాబోయే ఎన్నికల్లో గౌడ కులస్తులకు సముచిత స్థానం కల్పించిన వారికే మద్దతు ఉంటుందన్నారు. సమావేశంలో గౌడ సంఘం జిల్లా నాయకులు బుర్ర శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి చెప్యాల శ్రీనివాస్, యూత్ అధ్యక్షుడు ముంజ ప్రకాశ్‌గౌడ్, కార్యదర్శి తోడేటి శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ కొండయ్య, నాయకులు మొగిలి, పాకాల రమేశ్, దేశిని రాజయ్య, బందారుపల్లి రాయముల్లు, బత్తిని సురేశ్, బుర్ర భద్రయ్య, సుదగోని రాజు పలువురు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఆటవస్తువులు



ఆట వస్తువులు బహూకరిస్తున్న దాతలు

చొప్పదండి: మండలంలోని గుమ్లాపూర్ గ్రామంలో మంగళవారం స్వాతంత్య్ర దినోత్సవం పురస్కరించుకొని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు గడుగు జితేందర్, మండల అనిల్‌లు రూ.50 వేల విరాళం అందించారు. విద్యార్థులకు బహుమతులతో పాటు పుస్తకాలు, పెన్నులు, ప్యాడ్స్, బ్యాలెన్స్ సెట్ తదితర ఆట వస్తువులను ఉచితంగా బహూకరించారు. కార్యక్రమంలో సర్పంచ్ సౌజన్య, ఎంపీటీసీ లక్ష్మీనారాయణ, ఉపసర్పంచ్ శేఖర్, బీసవేని రాజశేఖర్, హెచ్ఎంలు రవీందర్ రెడ్డి, రామస్వామి పాల్గొన్నారు.

గద్దర్ సేవలు మరువలేం



వీణవంక: ప్రజాగాయకుడు గద్దర్ సేవలు మరువలేమని తెలంగాణ ఉద్యమ కళాకారుడు శ్రీరాం ఐలయ్య అన్నారు. మండలంలోని బేతిగల్ గ్రామంలో గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం మాట్లాడుతూ... పాటలతో ఎంత మంది కళాకారులకు స్ఫూర్తి నిచ్చాడని, భూస్వాముల, పెత్తందారుల ఆగడాలను అరికట్టడానికి తనపాటలతో ప్రజలను చైతన్యం చేశాడని కొనియాడారు. కార్యక్రమంలో సర్పంచ్ మోరె సారయ్య, ఎంపీటీసీ మోరె స్వామి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గొట్టిముక్కల రవీందర్ రావు, కొక్కిరాల శ్రీనివాస్‌రావు, బీజేపీ నాయకులు చొప్పరి సారయ్య, తదితరులు ఉన్నారు.

నూతన కార్యవర్గం

చొప్పదండి: పట్టణంలోని ఐదో వార్డు పరిధి లెజెండ్ యూత్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కొంకటి సందీప్, ఉపాధ్యక్షుడిగా కొత్తూరు దినేశ్, ప్రధాన కార్యదర్శిగా కొత్తూరు సాగర్, కోశాధికారిగా కొత్తూరి రమేశ్ నియామకమయ్యారు. నూతన కార్యవర్గాన్ని వార్డు కౌన్సిలర్ బిజిలి అనిత అభినందించారు.

రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

సాక్షినెట్‌వర్క్: చొప్పదండి, హుజూరాబాద్, మానకొండూర్ నియోజకవర్గాల్లో మంగళవారం స్వాతంత్య్ర దినోత్స వం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలు, కళాశాలలు, పాఠశా లలు,ఆసుపత్రులు, పోలీస్‌స్టేషన్లు, పంచాయతీలు, వివిధ పార్టీ కార్యాలయాల వద్ద జాతీయ జెండా ఎగురవేశారు. ఊరూరా జాతీయ జెండా పండుగ సంబురాలు అంబరాన్నంటాయి. విద్యార్థులు గ్రామాల్లో ర్యాలీలు తీశారు. అనంతరం వారి సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.తిమ్మాపూర్ మండల కేంద్రంలోని సాక్షి యూనిట్ కార్యాలయం ఆవరణలో బ్రాంచ్ మేనేజర్ వైద శ్రీనివాస్ జాతీయ పతాకం ఎగరవేశారు. విధినిర్వహణలో ప్రతిభ కనబరిచిన కండక్టర్లు,డ్రైవర్లకు హుజూరాబాద్ డిపో మేనేజర్ ప్రశంసా పత్రాలు అందజేశారు. సర్క్యులేషన్ అసిస్టెంట్ మేనేజర్ మధుకర్‌రెడ్డి, ప్రొడక్షన్ అసిస్టెంట్ మేనేజర్ ఓం ప్రకాశ్, రిపోర్టర్, సబ్‌ఎడిటర్లు, కార్యాలయ సిబ్బంది, సెక్యూరిటీలు తదితరులు పాల్గొన్నారు.



చొప్పదండి: జాతీయ జెండా ఎగురవేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ



తిమ్మాపూర్: క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే రసమయి బాలకిషన్



హుజూరాబాద్ ఏసీపీ కార్యాలయంలో..



గన్నేరువరం: మండల పరిషత్‌లో ఎంపీపీ మల్లారెడ్డి



వీణవంకలో ఆధునిక గ్రామదర్శిని కార్యాలయంలో..



గంగాధర: జెండావందనం చేస్తున్న ఎమ్మెల్యే రవిశంకర్



మానకొండూర్‌లో...



హుజూరాబాద్ ఎంపీడీవో కార్యాలయంలో...



మానకొండూర్ పోలీస్ స్టేషన్‌లో



రామడుగు: ఎంపీడీవో కార్యాలయంలో..



తిమ్మాపూర్: సాక్షి యూనిట్ కార్యాలయం ఆవరణలో..



రామడుగు: దేశనాయకుల వేషధారణలో విద్యార్థులు



మానకొండూర్: లింగాపూర్‌లో...



శంకరపట్నం: జెండా వందనం చేస్తున్న బీజేపీ నాయకులు

తొమ్మిదేళ్లలో అనేక సంక్షేమ పథకాలు

గన్నేరువరం: రాష్ట్రం ఏర్పడిన తరువాత తొమ్మిదేళ్ల పాలనలో పేదలు, రైతులు, మహిళలకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని జెడ్పీటీసీ మాడుగుల రవీందర్ రెడ్డి అన్నారు. హన్మాజిపల్లెలో నిర్వహించిన బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తలు, ఇన్‌చార్జీల సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి పథకాన్ని ప్రజలకు వివరిస్తూ రాబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ గెలుపే లక్ష్యంగా పని చేయాలన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు వెంకన్న, ఆర్ఎస్ఎస్ మండల కోఆర్డినేటర్ తిరుపతిరెడ్డి, సహకార సంఘం మాజీ చైర్మన్ కోటి, సర్పంచ్, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు మోహన్‌రెడ్డి, ఆంజనేయులు, సర్పంచ్ రజిత, ఆలయ చైర్మన్ చంద్రారెడ్డి, నాయకులు సుధాకర్, మహేందర్‌రెడ్డి, మానకొండూర్ నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షుడు సురేశ్, గ్రామశాఖ అధ్యక్షుడు సంజీవరెడ్డి, రాములు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జెడ్పీటీసీ రవీందర్‌రెడ్డి

అధికారులకు సమ్మె నోటీస్ అందజేత

శంకరపట్నం: రెండో ఏఎన్ఎంలు బుధవారం నుంచి సమ్మె చేయనున్నామని అధికారులకు మంగళవారం సమ్మె నోటీస్ అందజేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి వేణు, తహసీల్దార్ అనుపమ, ఎంపీడీవో బషీరొద్దీన్‌కు నోటీస్ అందించి సమస్యలు వివరించారు. 16సంవత్సరాల నుంచి కాంట్రాక్ట్ పద్ధతిలో విధులు నిర్వర్తిస్తున్నామని, రెగ్యులర్ ఏఎన్ఎంలతో సమానంగా ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ పనులు చేస్తున్నామని వైద్యఆరోగ్యశాఖ మంత్రికి తమ గోడు వెళ్లబోసుకున్నా ప్రయోజనం లేదని, సమాన పనికి సమాన వేతనం అందించాలని కోర్టు ఆదేశించినా అమలుకావడంలేదన్నారు. డిమాండ్ల సాధన కోసం సమ్మె చేయనున్నామని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో మల్లిక, జ్యోతి, వినోద, సుమలత, కనుకలక్ష్మి, శ్రీవాణి, స్వర్ణ, నర్సమ్మ, స్వప్న, సులోచన, సరోజన, వనజ, తదితరులున్నారు.



సమ్మె నోటీస్ అందిస్తున్న రెండో ఏఎన్ఎంలు

ఉద్యోగులకు అవార్డులు

సాక్షి నెట్‌వర్క్: చిగురుమామిడి మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ పూదరి రాజు, చిగురుమామిడి పీహెచ్‌సీ హెల్త్ సూపర్‌వైజర్ హాజీబాబా, కొండాపూర్ ఆశా కార్యకర్త సుగుణ, తిమ్మాపూర్ మండలం అల్గునూర్‌కు చెందిన మన్నె సరిత టెక్నికల్ ఆఫీసర్, ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్, హుజూరాబాద్ ఎంవీఐ ఎండీ సిరాజ్ రెహమాన్ స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా మంగళవారం జిల్లా కేంద్రంలో బీసీ సంక్షేమశాఖ మంత్రి గంగుల కమలాకర్ చేతుల మీదుగా ఉత్తమ అవార్డు, ప్రశంసా పత్రాలు అందుకున్నారు.



అవార్డు అందుకుంటున్న ఆర్ఐ పూదరి రాజు



హుజూరాబాద్ ఎంవీఐ ఎండీ సిరాజ్ రెహమాన్



మన్నె సరిత, టెక్నికల్ ఆఫీసర్, ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్

పోలీసులకు కాంగ్రెస్ నాయకుల ఫిర్యాదు

చొప్పదండి: నియోజకవర్గ కేంద్రం చొప్పదండిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా జెండా ఎగరకపోవడంపై కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, పట్టణ శాఖ అధ్యక్షుడు ముద్దం తిరుపతిగౌడ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై జెండా ఎగురవేయకుండా ఇంటిపై జెండా ఎగురవేశారని విమర్శించారు. నియోజకవర్గ ప్రజలకు క్షమాపణ చెప్పాలన్నారు. వెంట రాజేందర్ రెడ్డి, శంకర్, చందు, సంబోజి సునీల్, కనుమల్ల రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

గాంధీ చిత్రపటం ఎదుట పాదరక్షలు

శంకరపట్నం:తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా తసీల్దార్ అనుపమ జాతీయ జెండా ఎగురవేసేందుకు గాంధీ చిత్రపటం ఎదుట పాదరక్షలు విడిచారు. జెండా ఆవిష్కరణ అనంతరం పాదరక్షలు ధరించకుండా తహసీల్దార్ చాంబర్‌లోకి వెళ్లారు. గాంధీచిత్రపటం ఎదుట అధికారి పాదరక్షలు ఉండడంతో మీడియా కంటపడింది. ఈవిషయం తెలుసుకున్న అధికారులు కార్యాలయంలో పనిచేస్తున్న సిబ్బంది మొగిళిని పురమాయించడంతో పాదరక్షలు చేతిలో పట్టుకుని కార్యాలయంలోకి తీసుకెళ్లారు. దేశస్వాతంత్య్రం కోసం ప్రాణాలు అర్పించిన గాంధీని తహసీల్దార్ అవమానపరిచారని ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన సిబ్బందితో పాదరక్షలు మోపించారని పలువురు మండిపడుతున్నారు.

విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు



ప్రోత్సాహకాలు అందిస్తున్న నిర్వాహకులు

హుజూరాబాద్‌రూరల్: మండలంలోని జూపాక గ్రామం జిల్లా పరిషత్ పాఠశాలలో స్వాతంత్య్ర దినోత్సవం పురస్కరించుకొని నిర్వహించిన పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు మంగళవారం నగదు ప్రోత్సాహకాలు అందజేశారు. తాళ్లపల్లి శంకరయ్య స్మారకార్థం కుమారులు అమరేందర్, రాజేందర్, అశోక్ కార్యక్రమం నిర్వహించారు. హెచ్ఎం తక్కెళ్లపల్లి మాధవరావు, సర్పంచ్ గుగ్గిళ్ల అంకుష్, ఉపసర్పంచ్ తాళ్లపల్లి రమా రాజేందర్, ఎస్ఎంసీ చైర్మన్ రవి, టీచర్లు తదితరులు ఉన్నారు.

ఇల్లందకుంట: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆరో తరగతి నుంచి పదోతరగతి చదువుతున్న మెరిట్ విద్యార్థులకు దేవునూరి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నగదు ప్రోత్సాహకాలు అందించారు. మొత్తం రూ.22వేల నగదు అందించినట్లు ట్రస్టు వ్యవస్థాపకుడు శ్రీనివాస్ తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ శ్రీలతసురేందర్‌రెడ్డి, హెచ్ఎం సాంబయ్య, టీచర్లువేణు, పద్మ తదితరులు ఉన్నారు.

పదో తరగతి టాపర్లకు...



విద్యార్థులకు నగదు అందిస్తున్న అనిల్‌గౌడ్

తిమ్మాపూర్: మండలంలోని మన్నెంపల్లి గ్రామంలో 2022–23 విద్యా సంవత్సరం పదో తరగతిలో టాపర్లుగా నిలిచిన విద్యార్థులకు మన్నెంపల్లి ఉప సర్పంచ్ పొన్నం అనిల్‌గౌడ్ నగదు ప్రోత్సాహకాలు అందించారు. పరీక్షల సమయంలో పది ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకం ఇస్తాననడంతో విద్యార్థులు పోటీపడి చదివి ఉత్తమ జీపీఏ సాధించారు. ఐదుగురు విద్యార్థులకు పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నగదు అందించారు. టెన్త్‌లో అగ్రస్థానంలో నిలిచి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన పారండ్ల గ్రామానికి చెందిన పార్నంది అక్షిత, ఆరెల్లి సాయిశ్రీజ కుటుంబాలకు రూ.రెండు వేల చొప్పున అందిచారు. మరో నలుగురికి రూ.ఐదువందల చొప్పున ఆర్థిక సాయం చేశారు. ఈ సందర్భంగా అనిల్‌గౌడ్ మాట్లాడుతూ.. చదువుతోనే అభివృద్ధి సాధ్యమని, విద్యార్థులకు రాబోయే రోజుల్లో అండగా ఉంటానన్నారు. అనంతరం అనిల్‌గౌడ్‌ను సర్పంచ్ మెడి అంజయ్య, హెచ్ఎం మారుతి, ఉపాధ్యాయులు, ఎస్ఎంసీ చైర్మన్ సత్కరించారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు అశోక్, సంపత్, గోవిందరావు, నాయకులు సదయ్య, శ్రీనివాస్, రమేశ్, సురేశ్, తదితరులు పాల్గొన్నారు.

తాళం వేసిన ఇంట్లో చోరీ

శంకరపట్నం: మండలంలోని మొలంగూర్ గ్రామంలో తాళం వేసిన ఇంట్లో చోరీ జరిగింది. పోలీసుల వివరాలు.. మొలంగూర్‌కు చెందిన రాణవేని తిరుపతి కుటుంబసభ్యులతో కలిసి సోమవారం కరీంనగర్‌లో శుభకార్యానికి వెళ్లారు. అదే రోజు రాత్రి ఇంటికి రాగా తాళం పగలగొట్టి ఉంది. ఇంట్లోకి వెళ్లి చూసేసరికి బీరువా తెరిచి ఉండి వస్తువులు చిందరవందరగా పడిఉన్నాయి. బీరువాలో దాచిన రూ.20వేల నగదు, 20తులాల వెండి, అరతులం బంగారం వస్తువులను దొంగలు ఎత్తుకెళ్లారు. మంగళవారం కేశవపట్నం పోలీసులకు సమాచారమివ్వగా సీఐ సంతోష్‌కుమార్, ఎస్సై లక్ష్మారెడ్డి ఘటన స్థలాన్ని పరిశీలించారు. క్లూస్‌టీం వేలిముద్రలు సేకరించారు.

పాఠశాలకు సౌండ్‌బాక్స్‌ల వితరణ



మానకొండూర్: మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలకు స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా 1991–92 బ్యాచ్ పూర్వ విద్యార్థులు రూ.ముప్పై వేల విలువగల సౌండ్‌బాక్స్‌లను అందించారు.చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ పాఠశాలలో ఆవరణలో ఆనందంగా గడిపారు. నూనె వెంకన్న-వజ్రమ్మల జ్ఞాపకార్థం కుమారులు విజయ్‌కుమార్, విద్యాసాగర్ 2023 పదో తరగతిలో పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులు మణికంఠ, సాయితేజకు మూడువేల చొప్పున నగదు అందించి శాలువాతో సన్మానించారు. పాఠశాల అవసరాల నిమిత్తం రూ. ఆరువేల నగదు అందించారు. హెచ్ఎం శ్రీనివాస్, ఎస్ఎంసీ చైర్మన్ కవిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆక్సిజన్ కాన్సన్‌ట్రేటర్ అందజేత



చొప్పదండి: మండలంలోని కొలిమికుంటకు చెందిన కొమ్ము అనసూర్య ఊపిరితిత్తులు అనారోగ్యానికి గురికావడంతో కరీంనగర్‌లోని ఆర్కిడ్ ఆసుపత్రి యజమాని వికాస్‌సింగ్ రూ.లక్ష విలువైన ఆక్సిజన్ కాన్సన్‌ట్రేటర్ అందించారు. ఆక్సిజన్ లేకుండా బాధితురాలు బతకదని డాక్టర్లు చెప్పడంతో సర్పంచ్ ఎమ్మెల్యే రవిశంకర్‌ను సంప్రదించగా ఆయన సూచన మేరకు ఆర్కిడ్ యాజమాన్యం కాన్సన్‌ట్రేటర్ మంజూరు చేసింది. ఈమేరకు సర్పంచ్ తాళ్లపల్లి సుజాత, మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ శ్రీనివాస్‌గౌడ్ మంగళవారం స్వాతంత్య్ర దినోత్సవం పురస్కరించుకొని అనసూర్య ఇంటికి వెళ్లి పరికరం అందించారు. కార్యక్రమంలో నెరుమట్ల మల్లేశం, తోట ప్రభాకర్ రెడ్డి, చొక్కాళ్ల కనకయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ ఉపకులాల డివిజన్ అధ్యక్షుడిగా లింగయ్య

జమ్మికుంట: ఎస్సీ 57 ఉపకులాల హక్కుల పోరాట సమితి హుజూరాబాద్ డివిజన్ అధ్యక్షుడిగా తూర్పాటి లింగయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మంగళవారం జమ్మికుంట పట్టణ శివారులో ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షుడు సిరిపాటి వేణు ఆధ్వర్యంలో ఉపకులాల సభ్యుల సమావేశం నిర్వహించారు. అదే విధంగా వీణవంక మండల అధ్యక్షుడిగా గోడపూర్తి రాజేశం, జిల్లా ఉపాధ్యక్షులుగా నీలం సతీష్, పస్తం సారయ్య ఎన్నికయ్యారు. ఈసందర్భంగా లింగయ్య పదవి అందించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఉపకులాల హక్కుల కోసం పోరాడుతానని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షుడు అంజి, హుజూరాబాద్ మండల అధ్యక్షుడు సతీశ్‌వర్మ తదితరులు పాల్గొన్నారు.